విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

రాయదుర్గం: మణికొండ వాసవీ క్లబ్ కపుల్స్ బృందం ఖాజాగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు క్లబ్ అధ్యక్షుడు వంగవీటి వంశీకృష్ణ, కార్యదర్శి తల్లాడ యశ్వంత్ పుస్తకాలు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ కలగార్ల నిరీష, కోశాధికారి శిరీష, రీజియన్ చైర్మన్ గంగిశెట్టి నవీన్‌కుమార్, రీజియన్ కార్యదర్శి రామ్‌సురేష్, జిల్లా ఇన్‌చార్జి కిరణ్‌కుమార్, నాయకుడు ఈశ్వర్, క్లబ్ కార్యవర్గసభ్యులు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'సేవ్ బంగ్లాదేశ్ హిందూస్' ర్యాలీ

రాయదుర్గం: బంగ్లాదేశ్‌లో సేవ్ హిందూస్, సేవ్ హ్యుమానిటీస్' అంటూ టెలికామ్‌నగర్‌లో గురువారం స్థానికులు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు. భారతీయులపై దాడులు చేయడం అందరూ ఖండించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానికులు రవీందర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, దినేష్‌యాదవ్, రవీందర్‌రెడ్డి, సుభాష్, వెంకటేష్, వెంకట్‌రెడ్డి, ప్రవీణ్, కోమల్, కాలనీవాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



రాయదుర్గం: రాయదుర్గంలో వైభవ మహాలక్ష్మీ దేవి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు గురువారం ముగిశాయి. ఆలయంలో గురువారం మూల నక్షత్రం శుభ ముహూర్తాన వైభవ మహాలక్ష్మీ దేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జకీవుల్లా ఖాన్ కుటుంబాన్ని ఆదుకుంటాం

నాంపల్లి: అహ్మద్‌నగర్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు జకీవుల్లా ఖాన్ కుటుంబాన్ని ఆదుకుంటామని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. గురువారం నాంపల్లి నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో జకీవుల్లా ఖాన్ కుమారుడు మహ్మద్ అబ్దుల్ కలాం బంజారాహిల్స్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్‌ను కలిశారు. జకీవుల్లా ఖాన్ కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నట్లు ఆనంద్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

ఆర్థిక సాయం

చాంద్రాయణగుట్ట: రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం కోల్పోయి కోమాలోకి వెళ్లిన తోటి ఉద్యోగిని ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ఉద్యోగులు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేశ్ అన్నారు. ఫలక్‌నుమా ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న వి.శ్రీనివాసులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం కోల్పోయి కోమాలోకి వెళ్లారు. ఆయన ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఆయనకు తోటి ఉద్యోగులు సహాయం అందజేశారు. ఫలక్‌నుమా డిపోలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఆర్.శ్రీకాంత్, రాజు, కె.సుధాకర్ రెడ్డి, ఎం.ఆర్.ఎం.రావు, ఎం.డీ.గులాం గౌస్, విఠల్, విబికె రెడ్డి, విజయ్ కుమార్‌లు ఒక టీమ్‌గా ఏర్పడి ఫలక్‌నుమా, ఇతర డిపోల్లో పని చేస్తూ రిటైర్ అయిన ఉద్యోగులు దాదాపు రెండు లక్షల యాభై వేలు విరాళంగా సేకరించి మొత్తాన్ని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం డిపోలో కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్, డిపో మేనేజర్ రమేశ్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.

కళాకారుల పాదయాత్ర

గోల్కొండ: గోల్కొండ కోటలో పతాకావిష్కరణ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో జానపద, సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొనే కళాకారులకు రాష్ట్ర పర్యాటక శాఖ వారు టూరిస్టు బస్సుల్లో కోటకు తెచ్చారు. అయితే కార్యక్రమం ముగిసిన అనంతరం బస్సుల కోసం సంస్కృతిక కళాకారులు గోల్కొండ కోట నుంచి మహల్లా గంజ్, బంజారి దర్వాజా వరకు నడుచుకుంటూ వెళ్లారు. తిరుగు ప్రయాణంలో కళాకారులకు సరైన సమయంలో బస్సులు కోటకు రాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఓ వైపు ట్రాఫిక్ జాం, మరో వైపు తమ వాహనం ఎక్కడ ఉందో అంటూ కళాకారులు తమతమ బ్యాగులు చేతుల్లో పట్టుకొని పరుగులు తీస్తూ బస్సులను అందుకున్నారు.

'కోట'లో పర్యాటకుల ఇబ్బందులు

గోల్కొండ: పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన పర్యాటకులకు గోల్కొండ కోటలో జరిగిన పతాకావిష్కరణ వేడుకలు తీవ్ర ఇబ్బందులు కలగజేశాయి. గోల్కొండ కోటలో అధికారులు పర్యాటకులను మధ్యాహ్నం 12 గంటల తర్వాతనే అనుమతించారు. ఉదయం 8 నుంచి కోటకు వచ్చే అన్ని మార్గాల్లో రాకపోకలను ట్రాఫిక్ వారు నిషేధించారు. మక్కాయి దర్వాజా, ఫతేదర్వాజా, బంజారి దర్వాజా గుండా కేవలం పాసులు ఉన్న కార్లకు మాత్రమే అనుమతి ఇచ్చారు. చాలా మంది పర్యాటకుల వాహనాలకు కోటకు వెళ్లడానికి అనుమతి లేకుండాపోయింది. దీంతో వారు సెవన్ టూమ్స్ రోడ్, లంగర్‌హౌస్, రాందేవ్‌గూడ తదితర ప్రాంతాల్లోనేలో 3–4 గంటల వరకు రోడ్లపైన వాహనాలలోనే ఉండిపోయారు. మధ్యాహ్నం ఒంటి గంటకు గానీ వారికి కోటలో అనుమతి లభించింది.

సప్తపది కన్వెన్షన్ హాల్ ప్రారంభం

సంతోష్‌నగర్: కంచన్‌బాగ్ డీఆర్‌డీఓ టౌన్‌షిప్‌లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పునర్నిర్మించిన సప్తపది కన్వెన్షన్ హాల్‌ను ఎంఎస్‌ఎస్ డీజీ అండ్ డీఎస్ రాజాబాబు ప్రారంభించారు. కన్వెన్షన్ హాల్‌కు ఆనుకొని ఉన్న సప్తస్వర్ ఓపెన్–ఎయిర్ థియేటర్‌ను సౌత్ ఎస్టేట్స్ (ఆర్ అండ్‌డీ) సీసీఈ డాక్టర్ అనిల్ ఖురానా సమక్షంలో డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జి.ఎ.శ్రీనివాస మూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షేక్ గౌస్ మోహీనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ఇద్దరికి జైలు

విజయనగర్‌కాలనీ: అర్ధరాత్రి తరువాత కూడా వ్యాపారం చేస్తున్న ఇద్దరికి 14 రోజులు జైలు శిక్ష విధించిన ఘటన ఆసిఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మెహిదీపట్నం ఎల్‌ఐసీ కాలనీలో నివసించే మహ్మద్ ఇర్ఫాన్ (19) మెహిదీపట్నం మండిటౌన్ హోటల్‌లో కాషియర్‌గా పనిచేస్తున్నాడు. ఆసిఫ్‌నగర్ సయ్యద్‌అలీగూడాకు చెందిన మహ్మద్ ముజీబ్ అలీఖాన్ జిర్రా లోని ఫ్రెండ్స్ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో ఉద్యోగి. కాగా ఈ ఇరువురు మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత కూడా వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని నాంపల్లి క్రిమినల్ కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి బిసి.ఉమాపతిరావు ఇరువురికి 14 రోజులు జైలు శిక్ష విధించారు.



ఆదిత్య ట్యాలెంట్ పాఠశాలలో జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



కాటేదాన్ బీజేపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్



విజేత ట్యాలెంట్ పాఠశాలలో జెండాను ఆవిష్కరించిన మైలార్‌దేవ్‌పల్లి సబ్‌ఇన్‌స్పెక్టర్



మణికొండలో జెండాను ఆవిష్కరించిన చైర్మన్ నరేందర్ ముదిరాజ్, కమిషనర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్‌లు



నార్సింగిలో.. చైర్‌పర్సన్ నాగపూర్ణశ్రీనివాస్, కమిషనర్, వైస్ చైర్మన్, అధికారులు



ఖానాపూర్‌లోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించిన చైర్మన్ కృష్ణ, డైరెక్టర్‌లు, నాయకులు



మున్సిపల్ కార్మికులను సత్కరించిన అలకాపూర్ టౌన్‌షిప్ అసోసియేషన్ నాయకులు



కోకాపేటలో జెండాను ఆవిష్కరించిన పీసీసీ అధికార ప్రతినిధి ముంగిజైపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ విజయ్‌బాబు

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రవి కుమార్, అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ వెంకటరామిరెడ్డి, అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, హైదర్‌గూడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో శంకర్ రాథోడ్, నవాజుద్దీన్, సర్దార్, సుకుదేవ్‌సింగ్, అరవింద్‌సింగ్, నరేందర్ తదితరులు జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు.

–రాజేంద్రనగర్ జోన్ బృందం



ల్యాంకోహిల్స్ గేటెడ్ కమ్యూనిటీలో జెండాను ఆవిష్కరిస్తున్న వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి



వట్టినాగులపల్లిలో స్వాతంత్ర్య దిన వేడుకల్లో మాజీ చైర్‌పర్సన్ రేఖయాదగిరి



మణికొండలో... వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు



మణికొండలో భరతమాత వేషధారణలో మూడు రంగుల జెండాతో చిన్నారి



స్వాతంత్ర్య దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు



మణికొండ పంచవటి కాలనీలో జెండాను ఆవిష్కరించిన అధ్యక్షుడు సీతారాం



మణికొండ... గంగోత్రి నక్షత్ర గేటెడ్ కమ్యూనిటీ వాసులు



ఖానాపూర్‌లో...కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నర్సింహ, గండయ్యలు



బండ్లగూడలో జెండా ఎగరవేస్తున్న మేయర్ లతాప్రేమ్‌గౌడ్, కమిషనర్ శరత్‌చంద్ర తదితరులు



పోలీస్ అకాడమీలో గౌరవ వందనం స్వీకరిస్తున్న పోలీస్ అకాడమీ ఇన్‌చార్జి జాయింట్ డైరెక్టర్ డి.మురళీధర్



హైదర్షాకోట్‌లో జాతీయ జెండా ఆవిష్కరణలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి తదితరులు



కిస్మత్‌పూర్‌లో జెండా వందన కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యుడు భీమార్జున్‌రెడ్డి తదితరులు



పీఅండ్‌టీ కాలనీలో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ తదితరులు



శానిటేషన్ సిబ్బందికి నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న మేయర్ లతాప్రేమ్‌గౌడ్



జెండాను ర్యాలీగా తీసుకొస్తున్న విద్యార్థులు



శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో



ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో



మెథడిస్ట్ చర్చిలో జెండావిష్కరణలో నిర్వాహకులు



మణికొండ శ్రీ చైతన్య ఐపీఎల్ స్కూల్‌లో..



జెండావిష్కరణలో కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్



శివరాంపల్లిలో జెండావిష్కరణలో నాయకులు



అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఇన్‌స్పెక్టర్